



# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం । 29 । జూన్ । 2024 । పేజీలు : 8


## నేడు మెడికవర్ హాస్పిటల్‌ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హనుమకొండ ,జూలై 28 ,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వరంగల్ పట్టణంలో మెడికవర్ కార్పొరేట్ హాస్పటల్ ను మంత్రులతో కలిసి ప్రారంభిస్తున్నారు. 300 బెడ్స్, 150 ఐసీయూ బెడ్స్, 20 కి పైగా స్పెషాలిటీ వైద్య సేవలు, ఏడు ఆపరేషన్ థియేటర్స్, ప్రపంచ స్థాయి క్యాత్ ల్యాబ్ తో పాటు మరెన్నో ప్రత్యేకతలతో కూడిన మెడికవర్ హాస్పిటల్ ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్న సందర్భంగా అందుకు మెడికవర్ యజమాన్యం ఏర్పాట్లు పూర్తి చేసింది.










# వేగంగా కొనసాగుతున్న లక్నవరం తూముల మరమ్మత్తు పనులు

**కాకతీయుల కల్పతరువుకు దృఢత్వానికి చర్యలు**

**19 లక్షలతో మరమ్మతులు**

**నిధుల కేటాయింపులో సహకరించిన**

**మంత్రి సీతక్క కలెక్టర్ కు రైతుల ధన్యవాదాలు**

గోవిందరావుపేట, జూన్ 28 (మేజర్ న్యూస్ సూర్య): లక్నవరం చెరువు కాకతీయులు ప్రసాదించిన వరప్రసాదం. వేలాది మంది రైతులకు, లక్షలాదిమంది ప్రజలకు ఉపాధిగా, ప్రముఖ పర్యాటక కేంద్రంగా దేశవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్న చెరువు లక్నవరం. కాకతీయుల కాలం నుండి నేటి వరకు తూముల మరమ్మత్తు పై ఇప్పటివరకు దృష్టి సారించాల్సిన అవసరం రాలేదు. అయితే గతంలో కురిసిన భారీ వర్షాలకు కాకతీయులు అద్భుత నైపుణ్యంతో నిర్మించిన తూముల నిర్మాణం కొంతమేర దెబ్బతింది. తూముల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన రాళ్లు నీటి వరద తాకిడికి ఊడి కింద పడిపోవడంతో ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో 19 లక్ష రూపాయల నిధులతో మరమత్తు పనులను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో వర్షాలు కాస్త ఆలస్యం అవుతుండడంతో తూముల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. తమిళనాడు నుండి వచ్చిన ప్రత్యేక నిపుణులు తూము



నిర్మాణం రాళ్లను యధా స్థితిలో ఉంచేందుకు శ్రమించారు. ఇప్పటికే తూము షట్టర్ల వెల్డింగ్ పనులు, మరిన్ని మేజర్ పనులు పూర్తయినట్టు సమాచారం. కాగా లక్నవరం తూముల మరమ్మత్తు కోసం నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకు, జిల్లా కలెక్టర్ కు, అధికారులకు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.





## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



భీమదేవరపల్లి జూన్ 28 మేజర్ న్యూస్: హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రవీణ్ రెడ్డి అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రవీణ్ రెడ్డి హుస్నాబాద్ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారు అని సహకార సంఘం ద్వారా రైతులకు ఆయన ఎన్నో సేవలను అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ ముఖర్జీ ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య చొల్లేటి ప్రకాశం మాజీ ఎంపిటిసి చిట్కూరి రామచంద్రం బొల్లంపల్లి రమేష్ ఎంపీటీసీ మాడుగుల చింటూ కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ఆర్ వెంకట్ రెడ్డి పిడిశెట్టి కనకయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే చేపపిల్లల పంపిణీ చేపట్టాలి

**మోపరాష్ట్ర ప్రధాన కార్యదర్శితోట రమేష్**



నెల్లికుదురు జూన్ 28 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్రంలోగత ప్రభుత్వం 2016 నుండి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లోమత్స్యకారులకు ఉపాధి హామీ పథకంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్నిచేపడుతూ వచ్చారని, ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలోచేప పిల్లల పంపిణీ కార్యక్రమాలు జరిగేవని మోప రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోట రమేష్ అన్నారు.శుక్రవారంమోప రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులుపులి దేవేందర్,ప్రధాన కార్యదర్శి బొట్లపల్లిసంజీవన్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోటరమేష్ మాట్లాడుతూగత ప్రభుత్వం జూన్ మొదటి వారంలోచేప పిల్లల టెండర్స్ ప్రక్రియతో పాటుగా చేప పిల్ల పంపిణీ కార్యక్రమాన్నిమొదలు పెట్టేదని ,ప్రస్తుతంచేపపిల్లలటెండర్స్ గాని చేపపిల్లల పంపిణీ ప్రక్రియకు ఎటు వంటి ఆదేశాలు లేవనిఅన్నారు.మత్స్యకారుల జీవనాధారంచెరువులు కుంటలు కాబట్టిప్రభుత్వం స్పందించివెంటనే చెరువులలో కుంటలలో చేప పిల్లల పంపిణీ చేయాలనిడిమాండ్ చేశారు.

# రోడ్డు పై ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు తొలగింపు

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన డివిజన్ ప్రజలు**

గీసుగొండ జూన్ 28 మండలంలోని 17వ డివిజన్ జాన్ పాకలో ఉన్న సమస్యలను తెలపడానికి ఇటీవల పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండి జానీ కలిశారు.ఈ సందర్భంగా జాన్ పాకలో కబ్రీస్థాన్ (స్మశాన వాటిక స్థలం)ఏర్పాటు,అలాగే రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించాలని పరకాల ఎమ్మెల్యే





రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టి కి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అధికారులు వెంటనే రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంబాలను తొలగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరికి ప్రజలు , నాయకులు,కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండి జానీ,మీర్ మోహల్లా కమిటీ అధ్యక్షుడు ఎండి నజిరుల్లా ఖాద్రి,17వ డివిజన్ ఆదర్శనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ దస్తగిరి పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ,జూన్ 28,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.కవిత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు-1, ఇంగ్లీషు-1, అర్థశాస్త్రం-1, వాణిజ్యశాస్త్రం-2, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్-1 సబ్జెక్టులలో సంబంధిత పేజీలో 55%, ఓసి, బీసీలకు, 50% ఎస్సీ ఎస్టీలకు మార్కులు కలిగి ఉండాలని, నెట్, సెట్, ఎస్ఎల్ఈటీ, పీహెచ్ఈడీ బోధనా అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 2 వతేదీన కళాశాలలో సమర్పించాలని కోరారు. జూలై 3వ తేదీన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ (నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల) ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.



ఏటూరునాగారం. జూన్ 28.మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా లతో కలిసి ఏటూరు నాగారం ఆకులవారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ



# విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి



వసతి గృహం పరిశీలించి , విద్యార్థులతో అల్పాహారం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ఆహారం సరిగా ఉంటే విద్యార్థులు చదువు పై దృష్టి పెడతారని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడలు , సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ తగతులపై ఆసక్తి కనబర్చాలని విద్యార్థులకు సూచించారు.జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పౌష్టిక ఆహారం అందించడం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బాబా గీతే , ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఏ టి డబ్ల్యూ ఓ దేశిరం , ఇతర అధికారులు పాలోన్నారు.

**రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

## ఆస్పత్రి వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచన

చిట్యాల, జూన్ 28 మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేందుకు వైద్యులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వానా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై రోగులకు అవగాహన క ల్పించాలని, సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులను అందుబాటులో ఉండాలని తెలిపారు.తల్లికి కడుపు కోత ను తగ్గించేందుకు సాధరణ ప్రసవాలను ప్రోత్సహించాలని అందుకు గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండే నిరంతర క్రమం తప్పక వైద్య సేవలు అందిం చాలని సూచించారు. వైద్య సిబ్బంది, డాక్టర్లు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ సి సూపరింటెండెంట్ జీడీ తిరుపతి, తహశీల్దార్ ఖాజా మోహినుద్దీన్, వైద్య సిబ్బంది, ఆర్ ఐ భాస్కర్ల



రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చండి

## తెలంగాణ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్



భీమదేవరపల్లి జూన్ 28 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి గ్రామపంచాయతీ లో శుక్రవారం నాడు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సందర్శించారు.పీవీ జన్మదిన వేడుకలలో పాల్గొనడానికి వెళ్తూ మార్గంమధ్యలో ఉన్న గ్రామపంచాయతీ భీమదేవరపల్లి అక్కడ ఆగి ప్రజల యొక్క బాగోగులు అడిగి తెలుసుకున్నారు ట్రాక్టర్ పై వెళ్తున్న కార్మికులను ఆపి రైతులను త్వరలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని పేర్కొన్నారు.తదనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఎన్నిక అయ్యి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా తెలంగాణ నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చాలని గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వలేదని రాష్ట్రం ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మా యొక్క సమస్యల్ని విన్నవించడం జరుగుతుందని తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తూ కేంద్ర నుంచి రావాల్సిన సహకారాన్ని కోరుతున్నామని ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కలిసి ఉమ్మడి జాబితాలో ఉన్న అంశాల పరంగా 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధికి అనుకూలంగా వ్యవహరించాలని తెలంగాణ నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు ప్రభుత్వం పట్ల ఒత్తిడి పెంచి సహకరించాలని కోరుతున్నామని కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా నీతో కలిసి వస్తారని అభివృద్ధిలో సహకరించాలని పేర్కొన్నారు.

# విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి



## మంత్రి దనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం జూన్ 28.మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాల నేపథ్యంలో విషజ్వరలపై అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు అందుబాటులో ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో విష జ్వరాలపై వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని , ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని అన్నారు.






# భారతరత్న పివి నరసింహారావు 103వ జయంతి ఉత్సవాలు

### పీవీ స్వగ్రామం వంగరలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

### భూ సంస్కరణలకు ఆద్యుడు -సిరిసిల్ల రాజయ్య

### బావి భారత పౌరులకు ఆదర్శప్రాయుడు -తీన్మార్ మల్లన్న

భీమదేవరపల్లి జూన్ 28 మేజర్ న్యూస్ : మాజీ భారత ప్రధాని భారతరత్న తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ పీవీ నరసింహారావు 103 వ జయంతి వేడుకలు పీవీ స్వగ్రామమైన వంగర గ్రామంలో పీవీ మదన్మోహన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు తదనంతరం పీవీ సొంత ఇంటి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంత వాసి తెలంగాణ ముద్దుబిడ్డ అయిన పీవీ నరసింహారావు భూ సంస్కరణలు తీసుకువచ్చి స్వయంగా తానే అనుసరించిన మహనీయుడని ఈ ప్రాంతంలో ఉన్న బిసి మరియు ఎస్సీలకు తన వేల ఎకరాల భూమిని పంచిన త్యాగమూర్తి అని ఆయన ప్రధానిగా ఉన్న నాటికి దేశం అప్పుల ఊబిలో కూడుకుపోయి ఉంది అని ఆర్థిక సంస్కరణలు చేపట్టి భవిష్యత్తుకు అనుసరణీయ మైనటువంటి సంస్కరణలు చేపట్టారని పేర్కొన్నారు.పీవీ స్వగ్రామానికి అవసరమైన అభివృద్ధికి తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉన్నానని పేర్కొన్నారు.సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుడిగా హాజరు కావడం ఆనందంగా ఉందని పీవీ నరసింహారావు తన పదవికి గండం అని తెలిసి కూడా భూ సంస్కరణలు చేపట్టి స్వయంగా తన భూమిని పంచి ఇచ్చినటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.మైనార్టీలో ఉన్న ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాల పాటు దిగ్విజయంగా నడిపించిన ఘనత పీవీ నరసింహారావుకే దక్కుతుందని పేర్కొన్నారు.దేశం ఆర్థిక సంక్షోభంలో




కూరుకు పోయినప్పుడు బంగారం నిలువలు అమ్మితే తప్ప పరిపాలన జరపలేని పరిస్థితిలో ఉన్న దేశ పరిస్థితిని ఆయన ఆర్థిక సంస్కరణల వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముందు స్థాయిలో నిలబెట్టారని ఇప్పటికీ ఆయన సంస్కరణలు పాటించడం జరుగుతుందని సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు.తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తాను కేసీఆర్ తప్పుడు కేసుల వల్ల జైలు జీవితం అనుభవించానీ అదే సమయంలో పీవీ నరసింహారావు జీవిత చరిత్రను చదివానని దానివల్ల పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగర కు వచ్చి పూలమాల వేయాలనుకున్నాననీ తన టీం తో కలిసి ఆ మహనీయుడి కి నివాళులర్పించి ఆయన గురించి మాట్లాడే అవకాశం దక్కిందని పేర్కొన్నారు.ఇవి జయంతి ఉత్సవాలలో మంజులా రెడ్డి ఆర్డిఓ వెంకటేష్ ఏసీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల రూరల్ జూన్ 28 మేజర్ న్యూస్: పరకాల మండలం పైడిపల్లి మరియు లక్ష్మీపురం గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెం దిన బొచ్చు జనార్ధన్,కొండి బన్నీ,మునిగాల ఆగమ్మ, మంగలపల్లి శైలజ.కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరకాల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి సీనియర్ నాయకులు ప్రకాష్ రావు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎం జెపి ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రవీందర్



కమలాపూర్ జూన్ 28 మేజర్ న్యూస్ : కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలుర స్కూల్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ టి. రవీందర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన కమలాపూర్ లో ప్రిన్సిపాల్ గా పనిచేసి బదిలీపై సైదాపూర్ వెళ్లడం జరిగింది. ప్రస్తుతం గ్రేడ్ 1 ఆఫీసర్ గా ప్రమోషన్ పై కమలాపూర్ వచ్చారు. ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ని స్థానిక కమలాపూర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ కమలాపూర్ కు ప్రమోషన్ పై రావడం సంతోషంగా ఉందని కమలాపూర్ ఎం జె పి స్కూల్ లో నాణ్యమైన విద్య అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని, పిల్లల బంగారు భవిష్యత్తుకై అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుని మంచి వాతావరణం నెలకొల్పుతానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్ల శ్రీనివాస్, కానిస్టేబుల్ పుల్ల శంకర్ ,పిహెచ్డి స్కాలర్ పుల్ల కుమారస్వామి, రైల్వే ఎంప్లాయ్ శనిగరపు సాంబయ్య, పుల్ల శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలను కాపాడుకుందాం

### సీనియర్ పంచాయతీ కార్యదర్శి కోచ్చెర్ల వెంకటేశ్వర్లు



నెల్లికుదురు జూన్ 28 మేజర్ న్యూస్(సూర్య): నేటి నాగరిక సమాజం లోపెరుగుతున్న కాలుష్యం,తక్కువ న మోదు అవుతున్న వర్షాపాతాలను దృష్టి లో పెట్టుకొని ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలను కాపాడుకుందాం అని సీనియర్ పంచాయతీ కార్యదర్శికో చ్చెర్లవెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోపంచాయతీ కార్యద ర్శి వెంకటేశ్వర్లుమాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న ఎండలకుచెరువులు,కుంటలు ఎండిపోయి,భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయని,తద్వారాత్రాగునీరుకూడా కరువైపోతాయని అన్నారు.భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఉండాలంటే ప్రతి ఇంటికి ఇంకుడు గుంతచాలా అవసరమని అన్నారు.వర్షపు నీరుసైడ్ కాలువలలో పడి వృధా కాకుండా ఇంకుడు గుంతలలోకివెళ్లేలా చూసుకోవడంప్రతి ఒక్కరి బాధ్యత అనిఅన్నారు.ఈ ఇంకుడు గుంతల కారణంగారోడ్లపై గ్రామాలలోనీరు నిలిచి బురదగా మారకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు.

## కుటుంబ సభ్యులను పరమర్శ : మాజీ ఎంపీపీ రవీందర్ రావు



ఖానాపురం జూన్ 28,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపురం మండలంలోని అయోధ్యనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టం అనిల్ బాపమ్మ గొట్టం మల్లమ్మ మరణించారు.వారిభౌతిక కాయనికి పూలమాల వేసి కుటుంబ సభ్యులును పరమర్శించిన కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎంపీపీ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు అశోక్ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్జి శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి వెలమసంఘూ అధ్యక్షులు వార్డ్ మెంబర్ పానుగోటి ప్రవీణ్ రావు బిసి సెల్ అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కదురు సారయ్య బొంపల్లి అనిల్ అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా పెండ్లి రాజు గుగులోతు జగన సీనియర నాయకులు తక్కలపల్లి భాస్కరరావు తేజవత్ రాజు బానోత్ మల్లేష కడుదురి రాజు కొనకటి శ్రీను బానోతు వీరన్న కొంతం రాజు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మేడిగడ్డ బ్యారేజ్‌లోకి
# భారీగా చేరుకున్న వర్షపు నీరు



## బ్యారేజ్ పునరుద్ధరణ పనులకు బ్రేక్

మహాదేవపూర్ జూన్ 28 ,మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాకులో మరమ్మత్తుల పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఎగువన కురుస్తున్న వర్షపు నీరు వచ్చి బ్యారేజీలోకి చేరుతుండడంతో పునరుద్ధరణ పనులకు బ్రేక్ పడింది. బ్యారేజీ మొత్తం 85 గేట్లు ఉండగా అందులో 20వ గేటు మోరాయించడంతో గ్యాస్ కట్టర్ల సహాయంతో కట్ చేసి గేటు భాగాలను విడదీశారు. వరద నీరు 7వ బ్లాకు లోకి రాకుండా ఉండేందుకు 6వ బ్లాకు లోని 23 నుండి 26వ పియర్స్ మధ్యలో ఉన్న 3 గేట్లను మూసివేసి అప్ డౌన్ లో చేపట్టిన సిసి బ్లాక్ రీ అరేంజ్మెంట్ పనులను పూర్తి చేస్తున్నారు. గ్రౌంటింగ్ షీట్ ఫైల్స్, గ్రౌండింగ్ సి కెంట్ ఫైల్స్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. ఎగువ నుండి వరద వచ్చి బ్యారేజ్ లోకి చేరుతుండడంతో అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ లలో ఉన్న యంత్రాలను 3 రోజుల ముందు నుండి పైకి తీసుకొస్తున్నారు. మొత్తానికైతే వర్షాకాలం వెళ్లిన



తర్వాతనే మళ్లీ బ్యారేజీ పునరుద్ధరణ పనులు మొదలుకానున్నాయి.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సీఎంతో ప్రకటన చేయిస్తాం

### ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు... ఎమ్మెల్యేలను కలిసిన సిక్స్ మెన్ కమిటీ



హనుమకొండ, జూన్ 28 ,మేజర్ న్యూస్: జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సీఎంతో ప్రకటన చేయిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లు అన్నారు . శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను సిక్స్ మెన్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రెండు జర్నలిస్టు సొసైటీల జాగాలు క్లియర్ చేయటంతో పాటు, ఏ సొసైటీలో లేని వర్కింగ్ జర్నలిస్టుల కోసం అనువైన స్థలం కేటాయించాలని వారిని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు సీఎం రేవంత్ రెడ్డితో ఈ విషయం పై స్పష్టమైన ప్రకటన చేయిస్తామని మాట ఇచ్చారు. భూ కేటాయింపులకు సంబంధించి సీఎం తో అధికారులకు ఆదేశాలు జారీ చేయిస్తామని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న జర్నలిస్టుల సొంత ఇంటి స్థలం విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరినట్లు సిక్స్ మెన్ కమిటీ తెలిపింది. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కో-కన్వీనర్లు వేముల నాగరాజు, బొక్క దయాసాగర్, సభ్యులు, గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, బొల్లారం సదయ్య తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప పరిపాలన దక్షుడు పీవీ నరసింహారావు

పరకాల , జూన్ 28, మేజర్ న్యూస్: భారత రత్న ,మాజీ ప్రధాని పివి నరసింహారావు గొప్ప పరిపాలన దక్షుడు అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాఫర్ రిజ్వీ లు అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని, భారత రత్న పివి నరసింహారావు జయంతి సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్ , మార్క రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు

## నిరుపేద విద్యార్థి ఎంపిక

### ప్రోత్సహించి సన్మానించిన సాయిబాబా ట్రస్ట్

### కోచ్ కుమార్ స్వామిని అభినందించిన చైర్మన్



ఏటూరునాగారం. జూన్ 28 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం పూర్వమండలనాకి చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారుడు ఇండియా టీం కు ఎన్నికైన బొమ్మరాజు శివాజీ కి శుక్రవారం రోజున సాయిబాబా దేవాలయ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సాయి బాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ అర్చకులు భాను ప్రకాష్ శర్మ కోశాధికారి చిందుకూరి వెంకటరావు శివాజిని శాలువతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ కోచ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ స్థాయిలో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన శివాజీ ఎంపికై జోర్డాన్ దేశంలో అమ్మాన్ లో జరగబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లో పాల్గొనడం కోచ్ కుమారస్వామి యొక్క సేవలు అభినందనీయమని ఆయన అన్నారు.

## నాగారం రైతు విస్తరణ అధికారి జాడ ఏది...?

### రైతులకు అందుబాటులో ఉండని రైతు విస్తరణ అధికారి




పరకాల రూరల్ జూన్ 28 మేజర్ న్యూస్: రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను పరిష్కరించే రైతు విస్తరణ అధికారి జాడ కనబడడం లేదు.నాగారం గ్రామ రైతు విస్తరణ అధికారి జాడ ఎక్కడ అంటూ పరకాల మండలం నాగారం గ్రామ రైతులు అధికారిపై మండిపడుతున్నారు. క్లస్టర్ కేంద్రమైన నాగారం రైతు వేదిక యందు రైతు విస్తరణ అధికారి గత నెల రోజులుగా ఏ ఒక్కరోజు కనబడిన దాఖలాలు లేవు అని రైతుల సమస్యలు తెలుపుదామంటే అందుబాటులో ఉండడం లేదు. రైతు వేదిక చుట్టూ తిరుగుతూ ప్రతిరోజు పడిగాపులు కాస్తున్న అధికారి కనబడడం లేదు. అధికారికి ఫోన్ చేసి సమస్యలు చెబుదామంటే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని అందుబాటులోకి రావడం లేదు అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధికారిపై జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టి రైతులకు అందుబాటులో ఉండే అధికారుల ను ఏర్పాటు చేయాలని రైతులు విన్నవించుకుంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



ఆత్మకూర్ జూన్ 28,( సూర్య న్యూస్): ఆత్మకూరు మండలం అక్కంపేట వాస్తవ్యులు బిఆర్ఎస్ నాయకులు బొల్లెబోయిన రవి యాదవ్ తల్లి కేతమ్మ కొద్దిరోజులక్రితం మృతిచెందడంతో శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా కేతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కేతమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## కాంగ్రెసు పార్టీ ఆరు గ్యారంటీలు బోగస్

## మాజీ మంత్రి ఎర్రబెల్లి



జనగామ, జూన్28 మేజర్ న్యూస్ సూర్య: కార్యకర్తల బలం,ప్రజల మద్దతుతో అజేయమైన రాజకీయ శక్తిగా ఎదిగిన బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటానని మాజీ మంత్రి, జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో నూతనంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు చీకట్ల నుండి వెలుగు జిలుగుల తెలంగాణ బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందని,ఎన్నో రాజకీయ పార్టీలను చూసిన కెసిఆర్ విజన్ గల నాయకుడని కార్యకర్తలు అధైర్య పడొద్దు కేసులు పెట్టిన ఎదుర్కొనేనున్నట్టు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఆరు గ్యారెంటీలు ఒక బోగస్ అని తేల్చారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నేనుంటానని,గ్రామాల్లో కార్యకర్తలు మిలిటెంట్ యూనిట్ గా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ అభినందన సభ

## ఉపాధ్యాయుడు శ్రీహరికి ఘన సన్మానం



కేసముద్రం,జూన్ 28 న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం జడ్పీ హైస్కూల్ లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కస్తూరి శ్రీహరి ఈనెల 30వ,తేదీన ఉద్యోగ విరమణ చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం పాఠశాలలో ఉద్యోగ విరమణ అభినందన సభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఆర్టీయు మానుకోట జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ.. అంకిత భావంతో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయు డు శ్రీహరి విద్యార్థులు, తల్లిదండ్రుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.మండల నోడల్ ఆఫీసర్ కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన శ్రీహరి పలువురికి మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు.సంఘం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు బీరం జనార్ధన్ రెడ్డి,గోపాల శ్రీధర్ లు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు శ్రీహరి పీఆర్టీయు సంఘానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీహరిని కార్యక్రమానికి హాజరైన అతిధులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకన్న, మానుకోట మండల శాఖ ప్రధాన కార్యదర్శి రామోజీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ సుశీల, నెక్కొండ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ సింగ్, యాకూబ్ రెడ్డి, బండి విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం శారదాబాయి,ఉపాధ్యా యులు సూరం సుజాత, గునిగంటి శీను, గోపాల్, రాజ్ కుమార్, వేణు తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కో ఆప్షన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి జూన్ 28(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఎర్ర యాకోబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఓదార్చారు యాకూబ్ మరణం పార్టీకి తీరని లోటు అన్నారు గత 30 సంవత్సరాలుగా నమ్మిన నాయకుడిగా సేవలు అందించారని కొనియాడారు అతని కుటుంబాన్ని కాపాడుకుంటానని అన్నారు అతని కుమారులు అక్బర్ అన్వర్ లకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ ప్రధాన కార్యదర్శి పూస మధు నాయకులు శ్రీనివాస్ రెడ్డి అషరఫ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్ మొర్రి రాజేందర్ సోమన్న శ్రీను రాజాలు ప్రభాకర్ఎండి నాసర్ ఖలీల్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు డ్రిల్ సామగ్రి పంపిణీ



కేసముద్రం, జూన్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం నర్సింహు లగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దివంగత కొడిపాక అరుణ సామ్రాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారుడైన ఎంపీపీఎస్ నరసింహుల గూడెం ప్రధానోపాధ్యాయులు కొడిపాక రమేష్ శుక్రవారం పాఠశాలకు సుమారు రూ.3500 విలువైన బ్యాండు,గజ్జెలు కంజెర సామగ్రిని పాఠశాల సహ ఉపాధ్యాయులు పెరుమాండ్ల ప్రభాకర్, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం. రమేష్ మాట్లాడుతూ... గ్రామంలోని ముసలమ్మ దేవాలయ ఆవరణలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విధంగా అమ్మ లేదా నాన్న పేరు మీద ఒక చెట్టు వారి జన్మదిన లేదా పుణ్య తిథి రోజు పెట్టాలని దేశ ప్రజలందరినీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోరగా తమ తల్లి పుణ్య తిథి ఈనెల 29న, ఉన్నందున దేవాలయ ఆవరణలో ఒక పనస మొక్కను విద్యార్థుల సహాయంతో నాటి ఆ మొక్క పేరును అరుణ సామ్రాజ్యం గా నామకరణం చేసి ఆ మొక్క సంరక్షణను 4వ తరగతి విద్యార్థులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహ ఉపాధ్యాయులు పెరుమాండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ చెట్ల పెంపకం ఎంతో ఆవశ్యకం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని పీవీనరసింహారావు జయంతి వేడుకలు

గార్ల జూన్ 28 మేజర్ న్యూస్ ( సూర్య ); భారత దేశ మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు జయంతి వేడుకలు సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణ లకు ఆద్యుడు పీవీ నరసింహారావు అని భారతదేశాన్ని ఆర్థికంగా ఆధునికరించిన గొప్ప వ్యక్తి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భారతదేశ ప్రధానిగా వారి సేవలు చిరస్మరణీయమని పీవీ నరసింహారావు ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణ గౌడ్ జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మి ఎంపీపీ బట్టు నాగరాజు ముల్కనూర్ ఎంపీటీసీ సభ్యులు మాలోత్ వెంకట్ లాల్ భూక్యా నాగేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్ శంశాద్ బేగం పృథ్వీరాజ్ హథీరాం బాదావత్ రవి మహమ్మద్ మోహిన్ ఖాన్ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకుబ్ పాషా కోలా కుమార్ రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

## ప్రజా సంక్షేమ వేదిక రాష్ట్ర నాయకులు శనిగరపు శ్రీనివాస్



పరకాల, జూన్ 28, మేజర్ న్యూస్: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రజా సంక్షేమ వేదిక రాష్ట్ర నాయకులు శనిగరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం పరకాల లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. రాష్ట్రం లోని అనేక ప్రభుత్వ గురుకుల పాఠశా లలకు స్వంత భవనాలు లేక అద్దె భవనాలలో ఉంటూ సమస్యల వలయం లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు, మంచి నీటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా గురుకుల పాఠశాలల్లో సరిపడ ఉపాధ్యాయులు లేరన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే నిధులు మంజూరు చేసి గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వంగర పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ చేసిన ఏసీపీ తిరుమల్

భీమదేవరపల్లి జూన్ 28 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ను కాజీపేట ఏసిపి తిరుమల్ అకస్మికతనికి చేయడం జరిగినది ఇట్టి తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు ఎస్హెచ్ఓ గదిని స్టాఫ్ గది రైటర్ గదిని రికార్డు గదులను బాత్రూమ్స్ అన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సన్నిహిత జనరల్ డైరీ,కేడి,డీసి, రౌడీ షీట్స్ అన్ని రికార్డ్స్ పరిశీలించి సూచనలు ఇవ్వడం జరిగినది అని ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్లో ఉన్న సీసీ కెమెరాలు అన్ని పనిచేస్తున్నవా లేదా అని తనిఖీ చేయడం జరిగినది. సిబ్బందితో మాట్లాడి డ్యూటీ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి ప్రజల దరఖాస్తుదారుల మంచిగా రిసీవ్ చేసుకుని సరైన న్యాయం చేయగలరని, ప్రతి దరఖాస్తుదారుని సమస్యను త్వరితగతిన పరిష్కరించవలెను. ప్రజల సమస్యలు మన సమస్యలుగా అనుకోని తగు న్యాయం చేయవలసిందిగా దరఖాస్తుదారుల ను ఎక్కువ రోజులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పకూడదు అవసరమైన వాటికి చట్టపరంగా కేసులు నమోదు చేయవలెను ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలని సూచించడం జరిగినది. సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగతమైన సమస్యలు కుటుంబ సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగినది సిబ్బంది శాఖ పరమైన సమస్యలు గానీ శాఖ




పరంగా రావాల్సిన లావాదేవీలు ఉంటే తెలియ పరచాలని కోరడము జరిగినది. ఇట్టి ఆకస్మిక తనిఖీలు చేసిన ఏసీపి కాజీపేట వెంట ఎలుకతుర్తి సీఐ,ప్రవీణ్ పాల్గొనడం జరిగినది.

# పీవీ నరసింహారావు గొప్ప పరిపాలన దక్షుడు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య

హనుమకొండ , జూన్ 28, మేజర్ న్యూస్ : భారత రత్న,మాజీ ప్రధాని, పీవీ నరసింహారావు గొప్ప పరిపాలన దక్షుడు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 103 జయంతి సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పివి నరసింహారావు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వారిని తెలిపారు. అయన జయంతి సందర్భంగా అందరూ ఇక్కడకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వరంగల్ లో జన్మించి దేశ దశా దిశా మార్చిన మహా నాయకుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. 1952లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పీవీ.. ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధాని పదవులను అలంకరించారని తెలిపారు. సంస్కరణలకు బీజం వేసి కుంటు





పడుతున్న దేశ ఎకానమీని పట్టా లెక్కించారని తెలిపారు. ఆ ఫలాలు నేటి తరం అనుభవిస్తున్నామని అన్నారు . ఆనాడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా కూడా పీవీ అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. పీవీ కి 17 భాషల్లో ప్రావీణ్యం ఉన్నప్పటికీ తన మాతృభాష తెలుగు అభివృద్ధికి పీవీ ఎంతోగానో కృషి చేశారని అన్నారు. అంతకు ముందు పివి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,నాగరాజు,ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వా కాడే, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొల్లూరు నాగరాజు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

పర్వతగిరి( జూన్ 28 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి కొల్లూరి నాగరాజు కుమారుడు కొల్లూరి రేవంత్ కుమార్ ఇటీవల జరిగిన ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది కావున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాండా సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, మహిళ నాయకురాలు సావిత్రి, సుల్తానా కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం పూర్ణచందర్, భాస్కర్, కుమారస్వామి, కొమ్ము రమేష్, రాజు, పాపారావు, కిషన్, వెంకన్న, శంకర్, సాయి,పాల్గొన్నారు



# భూ తగాదాలో తండ్రి కొడుకులపై దాడి

### - మరిపెడ మండలం భూక్య తండాలో ఘటన

### - పోలీసు కానిస్టేబుల్ ఎదుటే దాడి

### - రాజకీయ ఎదుగుదల ఓర్వలేకే దాడులు: బాధితుడు

మరిపెడ,జూన్ 28,మేజర్ న్యూస్(సూర్య): భూతగాదాలో అన్న కుటుంబంపై తమ్ముడు,మరికొందరు కలిసి వ్యవసాయ భూమిలోనే కత్తి, రాళ్లతో దాడి చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్య తండా గ్రామ పంచాయతీలో శుక్రవారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. భూక్య తండా జీపికి చెందిన మాలోతు బిక్కుకు తండా పరిధిలో 10గుంటల భూమి కలదు. దానిని ఆనుకుని కుమార్తెకు మరో 6గుంటల భూమి ఉంది. అయితే సదరు భూమిని బిక్కు వేరే వారికి విక్రయించాడు. కాగా సదరు భూమికి సంబంధించి సరిహద్దులు కొన్నవారికి చూపిస్తుండగా బిక్కు తమ్ముడు కొడుకు మాలోత్ చంద్రకాంత్, భార్య, కుమారులతో కలిసి వ్యవసాయక్షేత్రం వద్దకు చేరుకుని గెట్టు రాళ్లు సరిచేస్తుండగా బిక్కుతో గొడవ పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే బిక్కు, అతడి కుమారుడిపై చంద్రకాంత్ కుటుంబ సభ్యులు మరికొంత మంది వ్యక్తులతో కలిసి దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఈ దాడిలో బిక్కు కుమారుడికి దేహమంతా గాయాలవగా, అడ్డు వచ్చిన బిక్కు సోదరిని సైతం రాయితో మోదగా తలకు గాయమైంది. కాగా ఈ హద్దు విషయంలో ఏళ్ల తరబడి వివాదం నడుస్తుండటంతో పోలీసు పీసీ సహాయంతో బిక్కు వ్యవసాయక్షేత్రంలోకి వెళ్లగా పోలీసు కానిస్టేబుల్ ఎదుటే దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. బాధితుడు బిక్కు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరిపెడ ఎస్ఐ గంద్ర సంతోష్ తెలిపారు.

**రాజకీయ ఎదుగుదల ఓర్వలేకే దాడి..**

భూక్య తండా గ్రామ పంచాయతీ నుంచి తన రాజకీయ ఎదుగుదల





చూసి ఓర్వలేకే మాజీ సర్పంచ్ కావాలని కుటుంబంలో తగాదాలు పెడుతున్నట్లు బాధిత మాలోత్ బిక్కు ఆరోపించాడు. ఉల్లేపల్లి పాత జీపీ పరిధిలో కాంగ్రెస్ పట్టు పెంచుకోవటంతో తనను అడ్డు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తనకు తన కుటుంబానికి ప్రాణా హాని ఉందని, పోలీస్ స్టేషన్ కు వెళ్లినా కొడతామంటూ కర్రలతో వీధుల్లో హల్చల్ చేస్తున్నారని వాపోయారు. పోలీసుల ఎదుటే తమ కుటుంబంపై దాడి చేయటంతో భయాందోళనలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశాడు.



# బాధిత కుటుంబాలను పరామర్శ

### ఎమ్మెల్యే రేవూరి, కుడా చైర్మన్ ఇనగాల



ఆత్మకూర్ జూన్ 28, (సూర్య న్యూస్): బాధిత కార్యకర్తల కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డిలు శుక్రవారం పరామర్శించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్యా రాజు ( నెంబర్) భార్య రజిత మృతి చెందగా రాజు కుటుంబానికి ఎమ్మెల్యే రేవూరి కూడా చైర్మన్ ఇనగాలలు మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత పారిశ్రామికవేత్త నాయినేని సంపత్ రావు తండ్రి రామారావు మృతిచెందగా సంపత్ రావు పరామర్శించారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బుచ్చి కొండ మల్లారెడ్డి, కామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎలగొండ లింగమూర్తి తల్లి సాంబమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బీ రం సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, నాయకులు మార్క రజనీకర్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు మాజీ సర్పంచ్ నాగే శ్లి సామెల్, బరుపట్ల కిరీటి తనువుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గేట్‌వాల్స్ లీకేజీలను సరిచేయాలి



పర్వతగిరి (జూన్ 28) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని వాటర్ ట్యాంకులను పర్వతగిరి స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శంకర్ శుక్రవారం రోజున పరిశీలించారు ఈ సందర్భంగా లీకేజీలున్న పైపుల వద్ద గేట్ వాల్స్ ను వెంటనే సరిచేయాలని సెక్రటరీకి ఆదేశించారు. ఎక్కువ లీకేజీలు ఉన్నచోట కొత్తవి అమర్చాలని సూచించారు నీటి సరఫరాకు మూల కేంద్రమైన వాటర్ ట్యాంకులను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచి క్లోరినేషన్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఎంపీవో పాక శ్రీనివాస్ మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూన్ 28 మేజర్ న్యూస్ సూర్య ::బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రాధాన్యతారంగాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. 2024-05 సంవత్సరంలో 2223.41 కోట్లు రుణ మంజూరుకు కమిటీ ఆమోదించిందని తెలిపారు. ఈ



సందర్భంగా 12 రంగాలకు 1991.55 కోట్లు రుణాలు మంజూరు.లక్ష్యం కాగా 1453.32 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 35354 మందికి 209.94 కోట్లు ముద్ర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించున్న లక్ష్యం మేరకు వ్యవసాయ, చేపలు పెంపకానికి, పామాయిల్ సాగు, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు, మహిళ



స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అట్టి ప్రాధాన్యత ను గుర్తించి మహిళా సంఘాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. భూపాలపల్లి జిల్లాను నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించిందని,



అట్టి యాస్పి రేషన్ జిల్లాలో 50 కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు లక్ష్యం కాగా 40 ఏర్పాటు చేశారని, మిగిలిన 10 ఏర్పాటు చేయాలని సూచించారు. కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుకు 1.20 కోట్లు సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో చేపలు, డ్రాగేన్ పండ్ల తోటలు, గొర్రెలు పెంపకానికి. మంచి అవకాశాలు న్నాయని బ్యాంకర్లు ఇట్టి యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎల్డిఎం తిరుపతి, ఆర్బిఐ నోడల్ అధికారి ఆలీబాబా, నాబార్డు ఈజీఎం రవి,డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకర టీఎస్



తాడ్వాయి జూన్ 27 మెజర్ న్యూస్ సూర్య సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా,అదనపు కలెక్టర్ పి.శ్రీజ లతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సాంప్రదాయం



ప్రకారం పూజారులు డోలు, సన్నాయి, వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పవిడిద్ద రాజు కు ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు.పూజారులు దేవాదాయశాఖ అధికారులు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజేంద్రం ,పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, స్థానిక తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ సిటీగా హనుమకొండ

### క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 28, మేజర్ న్యూస్: స్వల్ప వ్యవధిలోనే గణనీయమైన ప్రగతిని సాధిస్తూ హనుమకొండ స్పోర్ట్స్ సిటీగా మారుతోం దని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఎ. వాణి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధితో పాటు క్రీడా పాఠశాల ఎంపికలను పర్యవేక్షించారు. తొలుత స్టేడియంలోని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. 'కుడా' ఆధ్వర్యం లో గ్రాస్ నిర్మాణంతోపాటునగర మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ట్రాక్ మధ్యలో నూతనంగా రెజ్లింగ్ హాల్ నిర్మిస్తుండడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న బాలికల వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు. కొత్త భవన నిర్మాణం ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని డివై ఎస్ ఓ అశోక్ కోరారు. నాటి కమిషనర్ నేటి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు డివైఎస్ ఓ వివరించారు. అనంతరం స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాల ఎంపికల నిర్వహణ తీరును పరిశీలించారు. దీనిలో భాగంగా 800 మీటర్ల పరుగు పందెంను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. మెరుగైన ప్రతిభ కనబరిచి ఎక్కువ మంది విద్యార్థులు క్రీడా పాఠశాలలకు ఎంపిక కావాలన్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ఉన్న యువజన శాఖ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కేంద్రంలో శిక్షణ పొందుతున్న కంప్యూటర్ , టైలరింగ్ శిక్షణార్థులతో శిక్షణ కార్యక్రమ



నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. స్వల్ప వ్యవధిలోనే విశేష అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సూపరింటెండెంట్ మహ్మద్ నయీమ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు బి. కైలాస్ యాదవ్, తోట శ్యాం ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



